
మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం:ఎమ్మెల్యే జిఎంఆర్

**చిన్నచింతకుంట,మార్చి 14 ప్రభాతవార్త :** ఉమ్మడి మండల పరిధిలోని దాసర్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ నేతలతో పాటు గ్రామ యాదవ సంఘం నాయకులు గురువారం స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షులు దాసుయాదవ్, చిన్నప్ప యాదవ్, చిన్నయ్య యాదవ్, రాములు యాదవ్‌తోపాటు యాదవ సంఘానికి చెందిన 70 మంది బిఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్‌రెడ్డి, మాసిరెడ్డి, ఆంజనేయరెడ్డి పాల్గొన్నారు.

**బిఆర్‌ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీకిలోకి భారీ చేరికలు...** దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండలం దాసర్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ యాదవ సంఘము ఆధ్వర్యంలో గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు దాసుయాదవ్, చెన్నప్ప యాదవ్, చిన్నయ్యయాదవ్, రాములుయాదవ్, బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన 70 మంది యాదవ సోదరులు, దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి జిఎంఆర్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి మాట్లాడుతున్న జిఎంఆర్

# ఇది ఊహించని నిర్ణయం..

**పెద్ద లక్ష్యాలు ఒక్కసారి నెరవేరవు.. మోడీతోనే బిసిల అభ్యున్నతి..**

**బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్**



**మహబూబ్‌నగర్‌బ్యూరో,మార్చి14 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ బిజెపి ఎంపి టికెట్ ఈసారి తనకు కేటాయిస్తారని ఆశించిన అనుకున్న ఫలితం దక్కలేదని బిజెపి రాష్ట్రకోశాధికారి బండారిశాంతికుమార్ అన్నారు.ఈసందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.గత రెండుపర్యాయాలు తనకు టికెట్ కేటాయించినప్పటికి చివరి నిమిషంలో కొత్త అభ్యర్థులకు ఇచ్చిన నేపథ్యంలో ఈసారి పార్టీ తప్పకుండా తనకే ఇస్తుందని ఊహించానని కానీ ఈసారి కూడా ఊహించని నిర్ణయం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనుకూల నిర్ణయం కానందున నిరాశపడనవసరం లేదని, పెద్ద లక్ష్యాలు ఒక్కసారికే నెరవేరమని, పోరాటంలో అంతిమ విజయం తనదే అన్నారు.ఇది ఒక మలుపు మాత్రమే ముగింపు కాదని, మన పోరాట ప్రయత్నము విఫలం కాలేదని పేర్కొన్నారు. ఒక పెద్ద విజయానికి సమీపం వరకు వచ్చామని ఈ పోరాటంలో భుజం భుజం కలిపి ముందుకు అడుగులు వేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. అందరికి ఎప్పటిలాగే ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, బిసిల కొరకు అంకిత భావంతో కృషి చేస్తున్న దేవుడు మోదీ నేతృత్వం వహిస్తున్న బిజెపియే మెరుగైన మార్గం చూపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీని మళ్లీ ప్రధానిని చేయడానికి అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# నేటి నుంచి ఒంటిపూట బడులు..!!

**- ఎండ తీవ్రత పెరిగిన దృష్ట్యా జీఓ జారీ..**

**- ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం వరకు బడులు..**

**భూత్పూర్,మార్చి 14,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా పిల్లలకు ఒంటి పూట బడులు శుక్రవారం నుంచి నిర్వహించనున్నారు.తీవ్రమైన ఎండలతో రాష్ట్రం నిప్పుల కొలిమిగా మారడంతో రాష్ట్ర విద్యాశాఖ ఒక్కపూట పడులు నడిపేందుకు ఆయా విద్యాసంస్థలకు ఆదేశాలు జారీ చేసింది.ఉదయం ఎనిమిది గంటల వరకు పడుకుంటామనే పిల్లలు శుక్రవారం నుంచి తెల్లవారుజామునే లేవాల్సి ఉంటుంది.ఉదయం ఏడున్నరకే సిద్ధమై ఎనిమిది గంటలకు ఆయా పాఠశాలలకు చేరుకోవాల్సి ఉంటుంది.ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం పన్నెండున్నర గంటల వరకు విద్యాలయాల్లో ఉండి పన్నెండున్నర తర్వాత ఇళ్లకు చేరుకోవచ్చు.అయితే ఉన్నత తరగతులు చదివే విద్యార్థులు సాయంత్రం నాలుగున్నర గంటల వరకు తమ తమ పాఠశాలల్లో ఉండాల్సి ఉంటుంది. ఎండలు ముదిరి మండుతున్నాయి.భానుతేజుడు ఆరంభంలోనే తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఉదయం పదకొండయితే చాలు బయటకు వెళ్లలేని పరిస్థితేర్పడింది.వేసవి ఆరంభంలోనే పూర్ణ వేసవిని తలపించేలా భానుడు ప్రకాషిస్తున్నాడు.ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు బయటకు వెళ్లలేని పరిస్థితి దాపురించింది.మార్చి నెలలోనే ఎండ తీవ్రత 35-40 డిగ్రీలుంటే ఇక మే నెలలో దీని ప్రభావం ఏమేరకుండునోనని సామాన్యులు ఆందోళన పడుతున్నారు.జనం చల్లటి పానీయాల వైపు తమ దృష్టిని సారిస్తున్నారు.

# ప్రతి కార్యకర్తకు పార్టీ అండ..

**ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**హస్తం గూటికి బిఆర్‌ఎస్ నాయకులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 14 ప్రభాత వార్త :** కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటుందని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హన్వాడ మండలం వేపూరు గ్రామానికి చెందిన పలువురు బిఆర్‌ఎస్ నాయకులు హన్వాడ మండలం అధ్యక్షుడు మహెందర్, వేపూర్ గ్రామ అధ్యక్షులు యాదవరెడ్డి ఆధ్వ ర్యంలో డిసిసి అధ్యక్షుడు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి బిఆర్‌ఎస్ నాయకులకు కాంగ్రె స్ పార్టీ కండువా కప్పిపార్టీలోకి సారదంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీకు భరోసా ఇస్తుందని, మీకు రాబోయే రోజుల్లో మంచి అవకాశాలను పార్టీ కల్పి స్తుందని చెప్పారు. పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాల ని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకు లు ఎన్‌పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, డిసిసి సోషల్ మీడియా ఇంఛార్జి సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.




పార్టీలో చేరిన నాయకులతో మంత్రి, ఎమ్మెల్యేలు

## గెలిచినా ఓడినా ప్రజల్లోనే ఉన్నా..!

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

**కాంగ్రెస్ ఒక్క హామీ సక్కగా అమలు చేయలేదు**

**బిఆర్‌ఎస్‌కు పోటీ చేయడానికి అభ్యర్థులే లేరు**

**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు,**

**పాలమూరు పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డికె అరుణ**

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 14 ప్రభాతవార్త :** పాలమూరు అభివృద్ధికి, ఇక్కడి ప్రాజెక్టుల కోసం తాను ఎంతో కృషి చేశానని, ఇక్కడి ప్రజలకు తెలుసని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్‌నగర్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డికె అరుణ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తనపై నమ్మకంతో మహబూబ్‌నగర్ ఎంపి టికెట్ ఇచ్చిన కేంద్రంలోని బిజెపి అధిష్టానానికి, ప్రధాని మోదీ, హో మంత్రి అమిత్‌షా, పార్టీ అధ్యక్షులు నడ్డాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో ఓటమి పాలయ్యానని ఈసారి తప్పకుండా గెలుస్తానన్న నమ్మకం ఉందన్నారు. గత ఎన్నికల్లో బిఆర్‌ఎస్ 7 అసెంబ్లీ స్థానాల్లో అధికారంలో ఉన్నప్పటికి ఆనాడు 3 లక్షలకు పైగా మెజార్టీతో రెండోస్థానంలో నిలిచానని గుర్తు చేశారు. దేశంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు మరోసారి ప్రధాని మోదీ మానియా మొదలైందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే 12 స్థానాలు,పాలమూరు అభివృద్ధి జరగాలంటే నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ సీట్లు గెలవాల్సిందే అని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ సీటును గెలిపిద్దాం ప్రధాని మోదీకి కానుకగా ఇద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పాలమూరు జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేసానో ప్రజలందరికి తెలుసని, వారే తనను గెలిపిస్తారన్న నమ్మకం ఉందని తెలిపారు. ఈ ప్రాంత బిడ్డగా నన్ను నమ్మి గెలిపించండి..అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానన్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్‌కు ఇప్పుడు అభ్యర్థులే దొరకని పరిస్థితి నెలకొన్నదన్నారు. గతంలో ఇక్కడి నుండి గెలిచినోళ్లు ఇక్కడ లేరు. ఓడినా ఇక్కడ లేరు, కానీ తాను లోకల్ అనీ గెలిచినా ఓడినా పాలమూరు ప్రజలతోనే ఉన్నా..ప్రజల్లోనే ఉన్నానంటూ పేర్కొన్నారు. ఇప్పుడు వేయబోయే ఓటు పెద్ద ఓటు ప్రధానిని నిర్ణయించే ఓటు ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. గత ప్రభుత్వం చేసిన పొరపాట్లపై బిజెపి పోరాటం చేసినా కాంగ్రెస్ బిఆర్‌ఎస్, బిజెపి ఒక్కటే అన్న తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి మొదలైందని, మహిళలకు 2500 హామీ ఇవ్వలేదు. రైతుబంధు ఇవ్వలేదు, నిరుద్యోగ భృతి ఇవ్వలేదు, రుణమాఫీ చేయలేదని ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయి కాబట్టే కాంగ్రెస్ హామీల అమలు పేరుతో యాడ్స్,మీడియాలో ప్రమోషన్ చేసుకుంటోందని దుయ్యబట్టారు. దేశంలో కాంగ్రెస్ వచ్చేదిలేదు దీనావస్థలో ఉందని, బిజెపి తప్పకుండా 12 నుంచి 14 సీట్లను గెలుస్తుందని డికె అరుణ ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి.పద్మజారెడ్డి, పడాకుల బాలరాజు, జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవర్ధన్‌రెడ్డి, పి.సత్యం, క్రిస్టియానాయక్, పార్లమెంట్ కన్వీనర్ పవన్‌కుమార్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి ప్రశాంత్‌రెడ్డి, మహబూబ్‌నగర్ అసెంబ్లీ కంటెస్టెడ్ అభ్యర్థి మిథున్‌రెడ్డి, అచ్చుగట్ల అంజయ్య, జయశ్రీ, పద్మవేణి, లక్ష్మిదేవి, లక్ష్మి, సాహితిరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రవీణ్‌యాదవ్,పోతుల రాజేందర్‌రెడ్డి, గోవింద్‌నాయక్, నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డికె అరుణ




డికె అరుణకు మిఠాయిలు తినిపిస్తున్న పార్టీ శ్రేణులు

# ఎమ్మెల్సీ బరిలో ముగ్గురు..!

**గురువారంతో ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు**

**10 మంది అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ**

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 14 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నికలో నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారంతో ముగిసింది. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలో రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్‌కు 10 మంది అభ్యర్థులు పోటీనుంచి నామినేషన్ ఉపసంహరణ చేస్తూ ఫారం 6లో పత్రాలు దాఖలు చేశారు. దీంతో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితా స్పష్టత వచ్చింది. మొత్తం 16 మంది నామినేషన్‌లు దాఖలు చేయగా నామినేషన్ల పరిశీలనలో ఆర్. జీవన్‌రెడ్డి, శ్రీకాంత్ పిల్లెల, లక్ష్మిరెడ్డి నాగరకుంట అభ్యర్థుల నామినేషన్ పరిశీలన తర్వాత 13 మంది నామినేషన్‌లు ఆమోదించారు. గురువారం 10 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. నామినేషన్లు ఉపసంహరణ చేసుకున్న అభ్యర్థులు.. మున్నూరు రవి (స్వతంత్ర), గడీల కుమార్‌గౌడ్ (స్వతంత్ర), ఎస్. కృష్ణ (స్వతంత్ర), గావినోళ్ల బలరాంరెడ్డి (స్వతంత్ర), విజయ్ మంగి (స్వతంత్ర), పి. సుమలత (స్వతంత్ర), ఎం. శంకర్‌నాయక్ (స్వతంత్ర), మహ్మద్ రహీమ్‌ఖాన్ (స్వతంత్ర), దేవీ రవిందర్ (స్వతంత్ర), కొండ సుధాకర్‌రెడ్డి (స్వతంత్ర) స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నికకు పోటీలో తలపడనున్న అభ్యర్థులు 1.కాంగ్రెస్ (ఐఎన్‌సి) నుంచి జీవన్‌రెడ్డి మన్నె, బిఆర్‌ఎస్ అభ్యర్థిగా నవీన్‌కుమార్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి సుదర్శన్‌గౌడ్ ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలిచారు.

# ఆన్‌లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవాలి..

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 14 ప్రభాతవార్త :** ఆన్‌లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. వీటితో పాటు మాగనూరు మండలం వర్కూరు రీచ్ నుండి టిప్పర్ల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకుంటే మరుసటి రోజు డెలివరీ చేయడం జరుగుతుందని తెలిపారు. కాగా గత ఫిబ్రవరి 1 నుండి 29 వరకు మొత్తం 4725 ట్రిప్పుల ఇసుక జిల్లా ప్రజలకు డెలివరీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇసుక కొరకు ఎవరికి మధ్యవర్తులకు డబ్బులు ఇవ్వరాదని ఇసుక బుక్ చేసుకునేందుకు వెబ్‌సైట్ ద్వారా చేసుకోవాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్‌లోకి జితేందర్‌రెడ్డి..?

**- స్వయంగా ఆయన ఇంటికి వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి**

**- బీజేపీ ఎంపీ టికెట్ ఇవ్వనందుకేనా..**

**- పాలమూరులో రసవత్తరంగా రాజకీయాలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 14, ప్రభాతవార్త:** పాలమూరు రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరనున్నారా.. అంటే అవుననే అంటున్నాయి తాజా పరిణామాలు. గురువారం సీఎం రేవంత్‌రెడ్డి జితేందర్‌రెడ్డిని కలవడం హాట్ టాపిక్‌గా మారింది. తాను మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్ ఆశించడం, బీజేపీ రెండో విడత పార్ల మెంట్ అభ్యర్థుల జాబితాలో జితేందర్‌రెడ్డి పేరు లేకపోవడంతో ఆయన పార్టీ మారనున్నట్లు తెలిసింది. 1954లో ఆముదాలపాడు గ్రామంలో జన్మించిన జితేందర్‌రెడ్డికి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నది. ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. 1999లో బీజేపీ నుంచి, 2014 టీఆర్‌ఎస్ నుంచి రెండు సార్లు ఎంపీగా గెలుపొందారు. అయితే 2018లో బీఆర్‌ఎస్ టికెట్ రాకపోవడంతో బీజేపీలో చేరారు. అయితే ఈసారి తనకు తప్పనిసరి టికెట్ వస్తుందనే పూర్తి స్థాయి నమ్మకంతో ఉన్నారు. పార్టీలోనూ ప్రధానీ మోడీ, అమిత్‌షా,నడ్డాతో తనకు సత్సంబంధాలు ఉన్న కారణంగా తనకే టికెట్ వస్తుందని అనుకున్నారు. అయితే ఇతర కారణాల వల్ల చివరి నిమిషంలో తనకు కేటాయించకపోవడంపై అసంతృప్తితో ఉన్నట్లు తన అనుచరులు చెబుతున్నారు. తాను పార్టీ మారేది లేనిది తెలియాలంటే మరో కొంత కాలం వేచి ఉండాల్సిందే.



జితేందర్‌రెడ్డిని కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి

# పెండింగ్ సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వేగంగా పూర్తి చేయాలి...

**రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు,పౌర సరఫరాల అధికారులతో సమావేశం:కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి,మార్చి 14,ప్రభాతవార్త :** కేంద్ర ఆహార సంస్థతో పాటు,రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు అందించాల్సిన పెండింగ్ సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు,పౌర సరఫరాల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2020.21,2021.22 సంవత్సరాల్లో ఖరీఫ్,రబీ సీజన్లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న 430 ఏసీకేల ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ కు అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు.అదేవిధంగా 2022.23 రబీ సీజన్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న 546 ఏసీకేలను కేంద్ర ఆహార సంస్థకు అప్పగించాలని చెప్పారు.2023.24 ఖరీఫ్ సీజన్కు సంబంధించి 71 రైస్ మిల్లర్లు 4418 ఏసీకేల ధాన్యాన్ని కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని చెప్పారు.డిప్యూటీ తహసిల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణకు వెళ్లినప్పుడు రైస్ మిల్లర్లు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.అంతేకాకుండా తక్కువ నాణ్యత కలిగిన ధాన్యాన్ని స్థానంలో మంచి ధాన్యాన్ని రీప్లేస్ చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం.నగేష్,డీసీఎస్వో నగేష్,రైస్ మిల్లర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

# ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి..

**నిర్వహణ బాధ్యతలపై**

**సిబ్బందికి అవగాహనా, శిక్షణా కార్యక్రమం**

**శాంతిభద్రతల పరిరక్షణ**

**అంశంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి**

**ఎస్పీ రక్షితామూర్తి**

**జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్‌పవార్**

**వనపర్తి ప్రతినిధి మార్చి 14 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యం పై ప్రజల్లో విశ్వాసం కల్పించేలా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా, బాధ్యతతో విధులు నిర్వహించాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో పార్లమెంటు ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తితో కలిసి నోడల్ అధికారులు, సెక్టరియల్ అధికారులు తదితర ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణ బాధ్యతలపై అవగాహన, శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వస్తుందని, నోడల్ అధికారులతో పాటు ప్రతి ఒక్క సిబ్బంది వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పనిచేసే సిబ్బంది తెలిసి తెలియక చేసే తప్పులకు సైతం అవకాశం ఇవ్వకూడదని చెప్పారు. అందరూ భారత ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిష్పక్షపాతంగా , పారదర్శకంగా పనిచేయాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే తొలి 24,48,72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో నోడల్ అధికారికి సంబంధించిన విధులు వారి బాధ్యతలను వివరిస్తూ ప్రొజెక్టర్‌పై చూపిస్తూ అవగాహన కల్పించారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలిసు శాఖ అధికారులకు సూచించారు. అధికారులంతా సమన్వయం చేసుకుని ఎన్నికల విధులు చేయవచ్చని చెప్పారు. ఓటు ప్రాధన్యత, ఓటు హక్కుపై స్వీప్ యాక్టివిటీ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, సీవిజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులు పరిష్కారం, పోస్టల్ బ్యాలెట్ అలాగే పోలింగు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. నోడల్ అధికారులు వారి విధులు జాగ్రత్తగా నిర్వహించాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఈవీఎంల తరలింపు, అదే విధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సెక్టర్ అధికారులకు వాహనాల కేటాయింపు, పోలింగు సిబ్బందికి కావాల్సిన వాహనాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు.

**శాంతి భద్రతల పరిరక్షణ అంశంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి....**

ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ అంశంలో పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే విధంగా బెల్టు షాపుల విషయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. బైండోవర్ కేసుల అంశంలో అధికారులు అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్క పోలీసు అధికారి ఎన్నికల విధుల్లో నిష్పక్షపాతంగా, జాగ్రత్తగా పనిచేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేశ్, డీఎఫ్ఓ నవీన్, ఆర్డీవో పద్మావతి, డిఎస్పీ వెంకటేశ్వర్, అందరు నోడల్ అధికారులు, సెక్టర్ అధికారులు, ఫ్లైయింగ్ సర్వేవలెన్స్, విజిలెన్స్, వీడియో బృందాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

వార్త విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకర్లు కావలెను.

విలేకరులు కావాల్సిన ప్రాంతాలు

నారాయణపేట జిల్లా :
నారాయణపేట, రూరల్, క్రైం, మాగనూరు, నర్వ, కృష్ణ, మరికల్,కోస్గి, గుండుమాల్, కొత్తపల్లి, మద్దూర్,దామరగిద్ద, ధన్వాడ,మద్దూర్, ఫోటో గ్రాఫర్

వనపర్తి జిల్లా :
వనపర్తి మండలం, వనపర్తి అర్బన్

అర్హత : ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఇంటర్వ్యూ తేది:
తేది: 15.03.2024 (శుక్రవారం) ఉదయం 11 గం.కు జడ్చర్ల యూనిట్ కార్యాలయం నందు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.

సెల్: 9441615424

## రుద్ర సముద్రంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**మక్తల్, మార్చి 14 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం రుద్ర సముద్రంలో గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల స్వపరిపాలనా దినోత్సవం కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాలను వెంటనే పున: పరిశీలించి వెంటనే వీటిని పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత హయాంలో ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా దయనీయ స్థితిలో ఉన్నాయని విద్యాభివృద్ధికి ఎల్లవేళలా నా వంతుగా పూర్తిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటుపై హర్షం..


**కోయిల్‌కొండ,మార్చి 14 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఆర్యవైశ్య, కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మందిపల్లి అశోక్‌కుమార్ గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేషన్‌లు ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం నేతలు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని పోరాటాలు నిర్వహించారన్నారు. నేతల పోరాటాల కృషి వల్లే ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్యవైశ్య సంఘం కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ప్లేట్ల పంపిణీ



**మక్తల్,మార్చి 14 ప్రభాతవార్త :** స్థానిక మక్తల్ పట్టణంలో బిసి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సురక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలకలు, నోట్‌బుక్స్, పెన్సిల్లు, ప్లేట్లు బహూకరించడం జరిగింది. మండల నోడల్ అధికారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్‌గౌడ్, వార్డు మెంబర్ మొగులప్ప, నాయకులు భీమేష్, కృష్ణయ్య, సురక్ష ఫౌండేషన్ సభ్యులు రామకృష్ణారెడ్డి, కురుమయ్య, విద్యా వాలంటరీ వెంకటేష్, ఇతరులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అనిల్‌గౌడ్ మాట్లాడుతూ సురక్ష ఫౌండేషన్ వాళ్లు ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ముందుకు వచ్చినందుకు వారికి అభినందనలు తెలియజేస్తూ ఇలాంటి సేవాకార్యక్రమాలు కొనసాగించాలని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు,పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సురక్ష ఫౌండేషన్ మంచిపేరు తెచ్చుకోవాలని అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు తమపిల్లలను ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని సూచించారు.

## గద్వాల తాహసిల్దార్ కార్యాలయం సమాచార హక్కు చట్టం బోర్డుపై మారని ఆర్డీఓ పేరు




**గద్వాల ప్రతినిధి మార్చి 14 ప్రభాతవార్త:** గద్వాల తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు పై ఆర్డీఓ పేరు మారలేదు. ఇక్కడి నుండి బదిలీ అయినా ఆర్డీఓ పేరు ఉంది. ఇక్కడ ఉన్న ఆర్డీఓ పేరు లేదని ప్రజలు అంటున్నారు. సమాచారం హక్కు చట్టం 2005 ప్రకారం సమాచార అధికారులు వివరములు పట్టికలో అప్పిలేటు అధికారి పేరు మారలేదు. గద్వాల ఆర్డీఓ గా చంద్రకళ ఉన్నప్పుడు ఆమె పేరు ఉంది. ఆమె ఇటీవల మంచిర్యాలకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో నారాయణపేట ఆర్డీఓ రాంచందర్ ను గద్వాల ఆర్డీవోగా నియమించారు. సమాచార హక్కు చట్టం బోర్డులో అప్పిలేట్ అధికారిగా రాంచందర్ పేరు రాయాల్సి ఉండగా రాయలేదు.సమాచార హక్కులచట్టానికి అధికారులు అంతగా పట్టించుకోవడం లేదనడానికి ఈ సూచి బోర్డు నిదర్శనంగా నిలిచిందని ప్రజలు అంటున్నారు.

## ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలి:ఎంపిడిఓ



**లింగాల,మార్చి 14 ప్రభాతవార్త :** గ్రామాల్లో ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచేందుకు పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లో వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకుని ప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలోని మొక్కలకు సమయానికి నీరు అందించి పెరిగే విధంగా చూసే బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే అన్నారు. గ్రామాల్లో గ్రామ పంచాయతీ సిబ్బందిచే పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించుటకు పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలన్నారు. ఎన్ఎంఎస్ యాప్‌లో హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పని కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఎపిఓ హిమామ్ అలీ, ఎంపిఓ కర్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా దూల శేఖర్



**వెల్దండ,మార్చి14 ప్రభాతవార్త:** యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగా చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన దూలశేఖర్‌ను నియమిస్తూ జారీచేసిన ఉత్తర్వులను గురువారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లి శేఖర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్‌లు అందించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా పనిచేస్తున్న నన్ను యువజన కాంగ్రెస్ అగ్ర నేతలు గుర్తించి మండల ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించినందుకు యువజన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మోడీ సభను విజయవంతం చేయాలి...



**వెల్దండ, మార్చి 14 ప్రభాతవార్త:** ఈ నెల 16న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న విజయ సంకల్ప సభకు ప్రధాని మోడీ హాజరవు తున్నారని, సభకు వెల్దండ మండలం నుంచి బీజేపీ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేయాలని బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి తెలిపారు. శక్తి ఇన్‌చార్జిలు, ముఖ్య నాయకుల సమావేశంలో కుర్మిద్ద యాదగిరి మాట్లాడుతూ 3సారి మోడీ ప్రధాని కావడం ఖాయమన్నారు. పార్లమెంట్ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌ను భారీమెజార్టీతో గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి, అందోజు శ్రీనివాసాచారి, జూలూరి బాలస్వామి, విశ్వధర్‌రెడ్డి, సుమన్‌తో పాటు రవి ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు బ్లాక్ బోర్డుల బహుకరణ...




**కల్వకుర్తిరూరల్, మార్చి 14 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, క్లాస్మేట్ క్లబ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్‌బాబు పెళ్లి రోజు సందర్భంగా పాఠశాలకు బ్లాక్ బోర్డు‌ను క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో బహుకరించారు. అదే విధంగా ఇన్షీన్ జన్మదినం సందర్భంగా 8,9,10వ తరగతి విద్యార్థులకు గణిత పరీక్షలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను అందించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ ప్రెసిడెంట్ చిదిరే శ్రీనివాసులు, క్లాస్మేంట్ క్లబ్ అధ్యక్షులు బాధం రాఘవేందర్, వాసవీక్లబ్ కోశాధికారి దుగ్గి అశోక్‌కుమార్, క్లాస్మేట్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మాచిపెద్ది రవికుమార్, ప్రధానోపాధ్యాయులు, క్లాస్మేట్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ వెంకటరమణ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# ప్రజలు మత్తు పదార్థాల నుండి ఆరోగ్యం కాపాడుకోండి..





అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

గద్వాల ప్రతినిధి మార్చి 14 ప్రభాతవార్త: జిల్లా ప్రజలు మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జిల్లా ఐడిఓసిలోని తన ఛాంబర్‌లో మాదక ద్రవ్యాల నిర్మూలన అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటశాలలు కళాశాలల వద్ద మాదకద్రవ్యాలను విక్రయించకుండా పూర్తి నిఘా పెట్టాలన్నారు. ఇందుకుగాను ప్రతి పాఠశాల కళాశాలల్లో నలుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మత్తు పదార్థలను ప్రజలు వినియోగించకుండా యువతను మత్తు పదార్థాలకు దూరం చేయడానికి వైద్య, విద్య ఆరోగ్య, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. యువత మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండటానికి విస్తృతంగా కృషి చేయాలని సూచించారు. మెడికల్ షాపులలో డా.ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు కలిగి ఉండే మందులను విక్రయించకుండా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అవసరమైన చికిత్సలు చేయించాలన్నారు. జిల్లాను గంజాయి, మత్తు పదార్థల రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్, డ్రగ్ ఇన్స్పెక్టర్ రఫీ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటలక్ష్మి, వైద్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్‌రాజు, మెడికల్ ఆఫీసర్ డా.హేమలత, కలెక్టర్ కార్యాలయ తహసీల్దార్ నరేశ్, సిడిపిఓ కమలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో సమస్యలు తీర్చండి..

### తహసీల్దార్‌కు సిపిఎం పార్టీ బృందం వినతి



ఇండ్ల మధ్య నిలిచిన మురికి నీటిని చూపిస్తున్న దృశ్యం

**కొత్తకోట మార్చి 14 ప్రభాతవార్త:** మదనాపురం మండల కేంద్రంలో ఇటీవల లబ్దిదారులకు ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో వసతుల ఏర్పాట్లు కరువయ్యాయని సిపిఎం పార్టీ మదనపురం మండల కార్యదర్శి వెంకట్రాములు అన్నారు. గురువారం డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. పేరుకు ఇచ్చాము అన్నట్లుగా వ్యవహరించిన మండల బిఆర్ఎస్ నాయకులు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా దేవరకద్ర నియోజకవర్గంలో ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదని అన్నా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు బాత్రూమ్లు ద్వారా వెళ్లే నీల్ల కనెక్షన్ లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. తాగునీటికి అక్కడి వాసులు లబోదిబోమంటుంటే వారిపై స్థానిక అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్ల అంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈ నెల మార్చి 7వ తేదిన సిపిఐఎం పార్టీ జిల్లా నాయకులు సందర్శించడం జరిగిందని ఆరోజు వచ్చిన సమస్యల మీద స్థానిక ఎమ్మార్వో మదనపురం గ్రామ సెక్రెటరీకి సమస్యను వివరించిన ఈరోజు కూడా అక్కడ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరంగా ఉందని అన్నారు. అదే విధంగా ఎంఆర్ఓ ఫోన్ చేసిన సందర్భంలో మదనపురం గ్రామపంచాయితీ వాటర్ ట్యాంకు తుప్పు పట్టి పోయిందని సెక్రెటరీ చెబుతున్నారు. కనీసం గ్రామపంచాయితీలో నిధులు లేవని చెప్పడం విడ్డురంగా ఉందని తెలిపారు. తుప్పు పట్టిపోయిన ట్యాంకర్‌ని మరమ్మత్తులు చేయించకపోవడం చాలా విడ్డఊరంగా ఉందని అన్నారు. అదే విధంగా డబుల్ బెడ్‌రూమ్ గృహాలలో నివసిస్తున్న ప్రజలకు ఒక్కో రోజు కూడా వాటర్ ట్యాంకుతో వారి దాహాన్ని తడపలేదని మండిపడ్డారు. అక్కడ డ్రైనేజి కూడా రోడ్డు మీదనే పారుతుందని అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అధికారులు ప్రజల ఇండ్లను సందర్శించి వసతుల ఏర్పాట్లను కల్పించాలని స్థానిక తాహసిల్దార్ అబ్రహం లింకన్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకట్రాములు, నాయకులు కోటకొండ చెన్నయ్య, వెంకటేశ్, చిరంజీవి, మొగిలి, సత్యనారాయణ, విష్ణు, ఇండ్ల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి:బాల్‌రెడ్డి



**వీపనగండ్ల,మార్చి 14,ప్రభాతవార్త :** కేంద్ర బిజెపి ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయిలని తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి మద్దతుగా మండల కేంద్రంలో రోడ్డు పై గురువారం నాడు నిరసన చేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం రైతు ఉద్యమం జరిగిన సందర్భంగా రైతు ప్రతినిధులతో కేంద్ర బిజెపి ప్రభుత్వం చర్యలు జరిపి రాతపూర్వకంగా హామీలు ఇవ్వడం జరిగింది.నేటి వరకు అవి అమలు కావడం లేదు.కాబట్టి రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని,కనీస మద్దతు ధరల చట్టం చేయాలి,అని రైతు రుణమాఫీ చేయాలని.విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరించాలి.అని రైతులకు పదివేల పింఛన్ ఇవ్వాలి,అని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కరణ ఆపాలని,కనీస వేతనం కార్మికులకు 26 వేల రూపాయలు ఇవ్వాలని,2013 భూ సేకరణ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఇది అమలు చేయకపోతే రేపు జరిగే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలి వారు పిలుపునిచ్చారు.అని ఆయన తెలిపారు.ఆ రైతులకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో గ్రామ రైతు కమిటీ అధ్యక్షులు వెంకటయ్య,అలియాస్ వైఎస్ కోశాధికారి వెంకటస్వామి,రైతు నాయకులు ఈశ్వర్,సిహెచ్ వెంకటయ్య,బాలపేరు.వీరబాబు,గోపి,కృష్ణయ్య,వెంకటస్వామి,బత్తుల రాముడు,రామకృష్ణ,వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పెండింగ్ బకాయిలు చెల్లించండి..



**అమరచింత మార్చి 14 ప్రభాతవార్త:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.అజయ్ డిమాండు గురువారం నాడు అమరచింత మండల పరిధిలోని సింగంపేట ఉపాధి కూలీలతో వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉపాధి కూలీలతో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉపాధిహామీకి కేవలం 66వేలకోట్ల నామమాత్రం బడ్జెట్ ఏ మాత్రం కూలీల పొట్ట నింపదని వారు విమర్శించారు. కనీసం ఏడాదికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ పెట్టాలని డిమాండు చేశారు. వేసవికాలం కరువుదుష్ట ఎటువంటి పనులు నడవవని గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పేదల కడుపు నింపుతున్నదని అటువంటి ఉపాధికి తూట్లు పొడిచే విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం పథకాన్ని నీరుగార్చే విధంగా ఉన్న చర్యలకు స్వస్తి పలకాలని కోరారు. రోజు కనీస కూలీ 272 ప్రభుత్వం నిర్ణయించిందని రోజుకు 600 ఇవ్వాలని ఏడాదికి 200 రోజుల పాటు పనిదినాలను పెంచాలని కొలతల పద్ధతిని రద్దు చేయాలని ఎండాకాలం ఉన్నందున మార్చి ఏప్రిల్, మే నెలల్లో కూలితో పాటు అదనంగా సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండు చేశారు. పని ప్రదేశంలో టెంటు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ మంచినీటి వసతి ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో పంచాయితీ తరపున వాటర్ ట్యాంకుల ద్వారా ఉపాధి కూలీలకు మంచినీళ్లను సరఫరా చేయాలని జీవో ఉన్న అధికారులు అమలు చేయడం లేదని వాపోయారు. పెండింగులో ఉన్న కూలీల డబ్బులకు నిధులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, నర్సింహ, ఉపేంద్ర, సావిత్రి, ఆశమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన వారందరికి ఓటరుగా నమోదు చేయాలి..

### బిఎల్‌ఓలను ఆదేశించిన తహసిల్దార్



ఓటరు నమోదు కార్యక్రమంపై బిఎల్‌ఓలతో సమీక్షిస్తున్న తహసిల్దార్లు

**ఇటిక్యాల,మార్చి14 ప్రభాతవార్త:** మండలపరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో జనవరి 1, 2024వ సంవత్సరం నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులను ఇంటింటికి తిరిగి గుర్తించి ఓటరుగా నమోదు చేయాలని అలాగే ఈనెల 17వ ఆదివారం 18 ఏళ్లనిండిన వారందరి కోసం ప్రత్యేకంగా పోలింగ్ బూత్‌లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టాలని మండల బిఎల్ఓలకు తహసిల్దార్ నరెందర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం తహసిల్దార్ నందిని 2 మండలాల రెవెన్యూ అధికారులు, బిఎల్‌ఓతో ఓటరు నమోదు కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నరెందర్, ఎర్రవల్లి మండల ఇంచార్జి తహల్దార్ నందిని మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జనవరి 1,2024 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులను రెండు రోజుల పాటు ఇంటింటికి తిరిగి బిఎల్‌ఓలు గుర్తించాలని అలాగే 17వ తేదీ ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఉంటుందని ఎంత మందిని కొత్తగా ఓటరు నమోదు చేస్తారో సూపర్‌వైజర్లకు సమాచారం అందించాలని బిఎల్‌ఓలకు వివరించారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులకు కొత్తగా ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టి విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐలు భీమ్‌సేన్‌రావు, నరేష్, శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## ఇటిక్యాలలో మొదలైన శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం



**ఇటిక్యాల,మార్చి 14 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శాశ్వతఆధార్ నమోదుకేంద్రం తిరిగి ప్రారంభమైంది. ఆధార్ నమోదు కేంద్రంలో ప్రజల ఆధార్ కార్డులు అడ్రస్ మార్పు, కార్డు అప్‌డేషన్, చిన్నపిల్లలకు కొత్తగా ఆధార్ నమోదు తప్పులు సరి చేయటం, ఇంటి నంబర్ మార్పు, ఫోన్ నంబర్ లింకు వంటివి ఆధార్ నమోదు కేంద్రంలో సేవలు అందుతాయని యజమాని అబ్దుల్ బారి తెలిపారు. అదేవిధంగా అడ్రస్ మార్పు,ఇంటిపేరు మార్పు, అలాగే రాష్ట్రం, జిల్లా వంటి మార్పు కొరకు తహసిల్దార్ కార్యాలయంలో రెసిడెన్సి ధృవపత్రం తహసిల్దార్ జారీ చేసిన సర్టిఫికెట్‌ను వెంట తీసుకు రావాలని ప్రజలను కోరారు. ఇటిక్యాలలో ఏడాదికి పైగా శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం లేకపోవడంతో ఆధార్‌కార్డు అప్డేషన్, జిల్లా, రాష్ట్రం మండలం, అడ్రస్ మార్పు, రేషన్ కార్డులో ఈకెవైసి చేయించుకోవడం కోసం కర్నూలు, గద్వాల, మానవపాడు ప్రాంతాలకు ప్రజలు అవస్థలు పడి వెళ్లి ఆధార్ సేవలు చేయించుకున్నారు. ఇకనుండి మండల ప్రజలకు ఆధార్ నమోదు కేంద్రం ఇటిక్యాలలో ప్రారంభం కావడంతో అవస్థలు తప్పనున్నాయి.

## డోలారోహణ కార్యక్రమంలో రాజుల ఆశిరెడ్డి



**మక్తల్, మార్చి 14 ప్రభాతవార్త :** మండలంలోని పంచదేవుపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ ఆంజనేయులుగౌడ్ తమ్ముని కుమారుని డోలారోహణ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి రాజు రాజుల ఆశిరెడ్డి మారుతిగౌడ్, చక్రధర్, నాగేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కెటిదొడ్డి ఎంపిహెచ్‌ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**కెటిదొడ్డి,మార్చి 14 ప్రభాతవార్త :** కెటిదొడ్డి మండల కేంద్రంలో గురువారం విద్యార్థినీ, విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు స్వయ పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో బోధించి సాంఘిక సాంస్కృతికంగా భారతదేశ చరిత్రకు గల శిలా శాసనాలు, శిల్పాలు విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థులు చైతన్యవంతులు భావిరాలకు బాటలు వేయాలని ఈనాటి పౌరులే రేపటి విద్యార్థులు ఉత్తమమైన చదువులు చదివి లాయర్లు, డాక్టర్లు,ఇంజనీర్లు, కలెక్టర్లు ఉపాధ్యాయులుగా ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు కెటిదొడ్డి ఎంపిహెచ్‌ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు కలెక్టర్‌గా, డీఈఓగా, ఎంఈఓగా విధులు నిర్వహించారు. కార్యక్రమంలో కెటిదొడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సింహులు గౌడ్ మృతి పార్టీకి తీరని లోటు

### అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసిన మాజీ ఎమ్మెల్యే



**కొత్తకోట మార్చి 14 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం అప్పరాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహ గౌడ్ బుధవారం రోడ్డు ప్రమాదంలో మరణించారు విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గ్రామనికి చేరుకొని ఆయన పార్థివ దేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వెల్దండ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యువ నాయకులు



**వెల్దండ, మార్చి 13 ప్రభాతవార్త:** వెల్దండ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యువ నాయకులు సమీర్ అహ్మెద్ షేక్ గురువారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డిని శాలువాలతో సన్మానించారు. మైనార్టీ అభివృద్ధికి పెద్దపీట వేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరినట్లు ఆయన తెలిపారు.

## పందిర్ల కూరగాయల సాగుపై అవగహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న రావేపు విద్యార్థులు

**బిజినేపల్లి,మార్చి 14 ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం, జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం, కెవికె పాలెం నాలుగో సంవత్సరం విద్యార్థినిలు, మంగనూరు గ్రామంలో రైతులకు, పందిర్లపై కూరగాయల సాగు, వాటి ప్రయోజనాలను తెలిపారు. పందిర్లపై కూరగాయలు సాగు చేయడం వల్ల మొక్కలకు గాలి, సూర్యరశ్మి ధారాళంగా ప్రసరించడం వల్ల శిలీంద్రాల బెడద చాలా తక్కువ ఉంటాయని, పంట దిగుబడి, నాణ్యత పెరుగుతుందని, చీడపీడలు, తెగుళ్ల బెడద తగ్గిస్తుందని తెలిపారు. ఈ విధంగా సాగు చేయడంతో భారీ వర్షాలకు కూరగాయలు పాడవకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ఇందుకు రైతులు కూడా ఈ పద్ధతిని పాటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రావేప్ విద్యార్థినిలు నిహారిక, ప్రణయ, నివేదిత, వైష్ణవి, వైష్ణవిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ విజయ సంకల్ప సభను విజయవంతం చేద్దాం!



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**కల్వకుర్తి, మార్చి 14 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 16న నిర్వహించే విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గప్రసాద్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బోడ నర్సింహ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాలకు నిర్వహించే ఎన్నికల్లో భాగంగా విజయ సంకల్ప సభకు విచ్చేస్తున్నారని, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. 3వ సారి మోడీ ప్రధాని కావడం పక్కా అని, బీజేపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నీరుకంటి రాఘవేందర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవిగౌడ్, వివేకానంద, గంగాధర్‌చారి, విజయ్, నరేష్‌గౌడ్, పర్వతాలు, శ్రీధర్, శ్రీకాంత్, శివాజీ, మహేష్, బాల్‌రాజు, రామకృష్ణ, శివప్రసాద్, లక్ష్మి నరసింహ తదితరులు ఉన్నారు.

## విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలి



బిజెపి మండలాధ్యక్షులు యాదగిరి సలేశ్వరం

**లింగాల, మార్చి 14 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాల్ సమీపంలోని ఈనెల 16వ తేదీన ఉదయం 10 గం.లకు జరిగే విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బిజెపి మండలాధ్యక్షులు యాదగిరి సలేశ్వరం అన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా దేశ ప్రధానమంత్రి నరెంద్రమోడీ హాజరు కానున్నట్లు తెలిపారు. మండలంలోని బిజెపి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం బిజెపి కైవసం చేసుకుంటుందని ఆయన తెలిపారు. నరెంద్రమోడీ చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు, దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు.

### బిసిలకు ఎంపిలుగా పోటీ చేసే అర్హత లేదా..

## బిసిలను విస్మరించిన పార్టీలకు తగిన బుద్ధి చెప్తాం

బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం.శ్రీనివాస్ సాగర్




మాట్లాడుతున్న శ్రీనివాస్ సాగర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 14 ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అగ్రవర్ణాలకే సీట్లను కేటాయించి బిసిల ఆగ్రహానికి గురయ్యారని ఈ ఎన్నికల్లో ఆయా పార్టీలకు తగిన బుద్ధి చెప్తామని ఉమ్మడి జిల్లా బిసి సమాజ్ కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్ హెచ్చరించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో 65 శాతం ఉన్న బిసిలను ఏ మాత్రం పట్టించుకోకుండా, వాళ్ల అభిప్రాయం పరిగణనలోకి తీసుకోకుండా మూడు ప్రధాన రాజకీయ పార్టీలు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి పార్లమెంట్ అభ్యర్థులుగా సీట్లను ప్రకటించడానికి బిసి సమాజం మొత్తం ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తుందన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లో బిసి సమాజ్ అన్ని కుల సంఘాలు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల మద్దతుతో మన ఓటు మనమే వేసుకుందాం అని నిదానంతో ముందుకెళ్తూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిసి వాదాన్ని బలంగా తీసుకెళ్లి బిసిల సత్తాను పార్లమెంట్‌కు తాకే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మికాంత్ సారంగి, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర నాయకులు డికె నాయి, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహెందర్, బిసి సమాజ్ దేవరకద్ర నియోజకవర్గం కన్వీనర్ బి.శేఖర్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. సత్యం, ఆకుల శివ ముదిరాజ్ పాల్గొన్నారు.

## పంట పొలాలను సందర్శించిన వ్యవసాయ అధికారి



**బిజినేపల్లి, మార్చి14 ప్రభాతవార్త :** రైతులు వ్యవసాయ అధికారు సలహాలు, సూచనలు పాటించి సాగులో లాభాలు పొందాలని ఏఓ నీతి చెప్పారు. లింగసానిపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన పలు పంటలను వ్యవసాయ అధికారి పరిశీలించారు. రైతులు ఇష్టం వచ్చినట్లు ఎరువులు వాడకుండా వ్యవసాయ అధికారుల సూచనల మేరకే పంట పొలాల్లో ఎరువులను వాడాలన్నారు. వీలైనంత వరకూ సేంద్రీయ వ్యవసాయ విధానాలను అవలంబించాలని రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. పంటను చేరిన తెగుళ్లు పురుగుల విషయంలో అధికారులు సూచించిన మందులనే వాడాలని చెప్పారు. ఏఓ వెంట ఏఈఓ హేమ రైతులు ఉన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

● నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నేతలు



సీఎం రేవంత్‌రెడ్డితో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 14 ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల చిరకాల కోరిక ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో కల సాకరమైందని ఆర్యవైశ్య మహాసభ విద్యాకమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాం సుందర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీని 100రోజుల లోపే అమలు చేసే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడంతో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నేతలు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో ఆర్యవైశ్య మహాసభ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ కార్పొరేషన్ కోసం ఆర్యవైశ్యులు 10 సంవత్సరాలుగా దశల వారిగా ఆందోళనలు చేస్తున్న విషయం విధి తమేనని, కామారెడ్డిలో



సీఎం రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆర్యవైశ్య మహాసభ నేతలు

నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవం త్‌రెడ్డి ఇచ్చినహామీని నిలుబెట్టుకోవడంహర్షదాయకమన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్‌తో ఆర్యవైశ్యులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వైశ్యులందరు అండగా ఉంటామన్నారు. అనంతరం రేవం త్‌రెడ్డిని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి సన్మానిం చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బలుస శ్రీరాములు, నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి బిల్లకంటి రవి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, జిల్లా కోశాధికారి శివ్వజగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, వంగూరు మండల అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, వెల్దండ మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్యతో పాటు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎంఎల్‌సి అభ్యర్థి నవీన్‌రెడ్డి గెలుపుకు కృషి చేద్దాం

■ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మార్చి14, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ తరపున ఎంఎల్‌సి ఎన్నికలో పోటీ చేస్తున్న అభ్యర్థి నవీన్ రెడ్డిని గెలిపించి మాజీ సిఎం కేసీఆర్ కు బహుమతిగా ఇద్దామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి నాయకులకు సూచించారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.సి అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష పాత్ర ప్రజలకోసం పోషించడంనాకు ఇష్టం అని అన్నారు. స్థానిక సంస్థల హక్కుల కోసం పాటుపడతానని మీరంతా నాకు సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నవీన్ రెడ్డిని గెలిపించి అదే స్ఫూర్తితో రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశములో ఎం.ఎల్.ఎ లు కృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

మోహన్‌రెడ్డి, విజముడు, ఎం.ఎల్.సి చల్లా వెంకట్ రామి రెడ్డి, మాజీ ఎం.పిరావుల. చంద్రశేఖర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి. శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్ జెడ్పి.పి.టి.సి, ఎం.పి.టీ.సి, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనివేళలలో మార్పులు

■ ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు

**ఉప్పునుంతల, మార్చి 14 ప్రభాతవార్త:** వేసవిలో ఎండలు తీవ్రతరం అవుతుండడంతో ఉపాధి కూలీలు పని వేళలను మార్పులు చేసుకోవాలని ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు తెలిపారు. గురువారం మండల పరిధిలోని తాడూరు గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలు ఉదయం 7 గం.లకు పనులు ప్రారంభించాలని మధ్యాహ్నం 1 గం.లకు ఉపాధిహామీ పనులను విరమించాలని ఆయన వెల్లడించారు. గ్రామ నర్సరీలో బెడ్స్ ఖాళీగా ఉండకూడదని పంచాయతీ కార్యదర్శి తులసీరావుకు సూచించారు. ఉపాధి పనులలో కూలీల సంఖ్యను పెంచాలని ఆయన సూచించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కారణంగా కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్ర



తాడూరులో కూలీలకు అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు

మంలో ఎపిఓసుదర్శన్‌గౌడ్, ఈసి కుర్మారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ ఉమాపతి, పంచాయతీ కార్యదర్శి తులసిరామ్, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రయ్య పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ఉప్పునుంతల, మార్చి 14 ప్రభాతవార్త:** పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని వెల్టూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోకల రవిశేఖర్ అన్నారు. గురువారం వెల్టూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి మాతృవందనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిర్భయంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని ఆయన కోరారు. కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. గత పరీక్ష ప్రశ్నా పత్రాలను పరిశీలించి వాటిలో వచ్చే అంశాలను చదువుకోవాలని ఆయన సూచించారు. సమయం వృధా చేయకుండా ఆబ్జెక్టివ్ ప్రశ్నలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఆ



వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు


పాఠశాల హెచ్ఎం రవిశేఖర్, ఉపాధ్యాయులు సింగోటం, వెంకట్‌రెడ్డి, రామోజీ, పరమేశ్వర్, అశోక్, జ్యోతి, పుష్పలత, వసంత్‌కుమార్ యాదవ్, మహ్మద్ బురాన్ 10వ తరగతి విద్యార్థులు ప్రవళిక, అక్షయ, అశ్విని, సాయికుమార్, భరత్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో క్రీడలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

**ఇటిక్యాల, మార్చి 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ ఏఎస్‌నగర్ హైదరాబాదులో జాతీయస్థాయి పోటీలు నిర్వహించగా మండల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఆర్. ప్రణీత్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలో పాల్గొని తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ తిరుపతయ్య, ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్ తెలిపారు. అలాగే గత నెలలో సెపక్ త క్రా సబ్ జూనియర్ విభాగాలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు నిచల్, విష్ణులు జాతీయ స్థాయి క్రీడలకు ఎన్నికైనట్లు గురుకుల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మండల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో చదువుతూ ఈ స్థాయిలో



బాల్ బ్యాడ్మింటన్ జాతీయ స్థాయికి ఎన్నికైన ఇటిక్యాల గురుకుల విద్యార్థి ఆర్. ప్రణీత్



జాతీయ స్థాయిలో సేపక్ తక్రా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

విద్యార్థులు ఎంపిక కావడంతో గురుకుల రీజనల్ కో ఆర్డినేటర్ ఫ్లారెన్స్ రాణి, జోగులాంబ గద్వాల జిల్లా గురుకుల సమన్వయ అధికారి రఘు, తోటి విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికైన విద్యార్థులను అభినందించారు.

## 28వ రోజు కొనసాగుతున్న దీక్ష



**రేవల్లి, మార్చి 14, ప్రభాతవార్త:** రేవల్లి మండల పరిధిలోని బండరావిపాకుల గ్రామం ఏదుల వీరాంజనేయ ప్రాజెక్టులో బండరాయిపాకుల, కొంకలపల్లి 2015 లో ముంపునకు గురయింది. కొందరికి పునరావాసం డబ్బులు రాలేదు. ముగ్గురికి సంవత్సరాలు గడుస్తున్నా పరిహారం అందలేదు. 28 రోజుల నుంచి దీక్ష చేస్తున్న అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని అధికారుల తీరుకు నిరసనగా బాధితులు దీక్ష 28 రోజుకు చేరింది. స్పందించడంలేదని వ్యక్తం చేస్తున్నారు. దీక్ష చేస్తూ వారి నిరసనను తెలియజేశారు. మందినెలల గడుస్తున్నా మాకు పునరావాసం డబ్బులు మరియు కొత్త గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇవ్వడంలేదని పాత గ్రామంలో దొంగల బెడద ఉందని మాకు భద్రత కల్పించాలని వారు కోరారు. అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించేది లేదని అవసరమైతే దేనికైనా ముందుకు పోతానని సుకుమార్ రెడ్డి అన్నారు. అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నాడు.

## నేటి నుంచి ఒంటిపూట బడులు

**ఉప్పునుంతల, మార్చి14 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు నేటినుంచి ఒకపూట తరగతులను నిర్వహించాలని మండల విద్యాధికారి రామారావు తెలిపారు. ఉదయం 8 గం.ల నుంచి 12.30 గం.ల వరకు తరగతులు నిర్వహించాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. పదవ తరగతి పరీక్షా కేంద్రం కలిగిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతలలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 5 గం.ల వరకు 6 నుంచి 9వ తరగతి వరకు తరగతులను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు పట్ల ప్రత్యేకంగా అభినందనలు



మండల రెడ్డిసంఘం నాయకులు చీమల బుచ్చిరెడ్డి

**ఉప్పునుంతల, మార్చి 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీమర్ల బుచ్చిరెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. బుధవారం రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రెడ్డి అసోసియేషన్ కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం పట్ల ఇది చరిత్రాత్మ కమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వాలలో తెలంగాణ రెడ్డి కార్పొ రేషన్ ఏర్పాటు కోసం హామీ ఇచ్చి విస్మరించిందని, ప్రస్తుతంతెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం పట్ల మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం పట్ల తెలంగాణ యావత్ పేదరెడ్డి సంఘం ప్రత్యేకంగా అభియాన్ తెలిపారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రయాణీకులకు అన్నదానం



అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**కల్వకుర్తిటౌన్, మార్చి 14 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో గురువారం ప్రముఖ పారిశ్రామిక వేత్త జూలూరి రమేష్‌బాబు పెళ్లి దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి లయన్స్‌క్లబ్‌ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృత పరుస్తామన్నారు. కల్వకుర్తి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో లయన్స్‌క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో 400 మంది ప్రయాణీకులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి శ్రీధర్, ప్రచార కార్యదర్శి అప్పాయిపల్లి శ్రీనివాస్, తర్నికల్ శ్రీనివాస్, దారమోని గణేష్, రవిగౌడ్ ఉన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమం కోసమే జర్నలిస్టు యూనియన్ ఆఫ్ తెలంగాణ స్టేట్

- జస్ట్ సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బసవరాజు
- బాలానగర్ మండలం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



నూతన కమిటిని సన్మానించిన దృశ్యం

**బాలానగర్, మార్చి 14 ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని, జర్నలిస్టుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమం కోసం జర్నలిస్టు యూనియన్ ఆఫ్ తెలంగాణ స్టేట్, జస్ట్ సంఘం నూతనంగా పురుడు పోసుకున్నదని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జస్ట్ కన్వీనర్ బసవరాజ్ పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు బాలానగర్ మండల కేంద్రంలోని పెద్దాయపల్లి చౌరస్తా వద్ద మండల నూతన కమిటిని బసవరాజ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల నూతన అధ్యక్షులుగా విస్లావత్ లక్ష్మణ్ నాయక్, గౌరవ అధ్యక్షులుగా పి శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మల్లే శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా వికె నవీన్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా బసవరాజ్, కోశాధికారిగా శ్రీశైలం యాదవ్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా కన్వీనర్ బసవరాజు, కమిటి స్టేట్ సభ్యులు వెంకటేష్‌లు మాట్లాడుతూ ఇదివరకు ఎన్నో సంఘాలు జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసినా ఆచరణలో సామాన్య జర్నలిస్టుల సంక్షేమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ నూతనంగా ఏర్పడిన జస్ట్ యూనియన్ మాత్రం జర్నలిస్టుల సమస్యల సాధన కోసం, వారి సంక్షేమ అభివృద్ధి కోసం నిర్మాణాత్మక పాత్ర పోషించడం జరుగుతుందని వెల్లడించారు. ముఖ్యంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న విద్య, వైద్యం గృహ వసతితో పాటు ఇతర సాధారణ సమస్యలన్నింటిపై ప్రతి నిత్యం పోరాటం చేస్తుందనిగుర్తు చేశారు. నూతన కమిటికి అధ్య క్షులుగా ఎన్నికైన లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో గతంలో టిడబ్ల్యుజె వన్‌ఫోర్ త్రి ఆధ్వర్యంలో చెట్లు నాటడం, ఇతర పలు సేవా కార్యక్ర మాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇలాంటి కార్యక్రమాలు భవి ష్యత్తులో కూడా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపిద్దాం!

**బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభోగం వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యేలు కృష్ణ మోహన్‌రెడ్డి, విజయుడు**



**గద్వాల ప్రతినిధి, మార్చి 14, ప్రభాతవార్త:** మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డిని గెలిపిద్దాం అని ఎమ్మెల్యేలు కృష్ణ మోహన్‌రెడ్డి, విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వంకట్‌రాంరెడ్డి, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్, గద్వాల నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో సన్నాహాక సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఉప ఎన్నికలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీలో బిఆర్ఎస్ పార్టీ తరపున బిఆర్ఎస్‌అధినేత కెసిఆర్ నవీన్ కుమార్‌రెడ్డిని బలపరచడం జరిగిందని అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా లోని బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధులు దాదాపుగా 900 మంది ఉన్నారని కావున ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ కుమార్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసివేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. ఇప్పటికే కాంగ్రెస్‌పార్టీ నాయకులు మన ప్రజా ప్రతినిధులకు ఇబ్బం దులకు గురి చేస్తున్నారన్నారు. వివిధ ప్రలోభాలకు లొంగదీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు అన్నారు. వాటిని తిరస్కరించి మన అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డిని గెలిపించి మరొకసారి స్థానిక సంస్థ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభోగంవచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని అని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు స్థానాల్లో మాత్రమే గులాబీ జెండా రెపరెపలాడింది, మూడు నెలల్లోనే కాంగ్రెస్ పాలనలో ఆరు హామీలు అమలు కాకుండా ప్రజలకు మోసం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. కాబట్టి వీరికి తగిన బుద్ధి చెప్పాలంటే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధినేత బలపర్చిన అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి కి మీ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీ ఎన్నికల్లో కోల్పోయిన స్థానంలో బదులుగా ఎమ్మెల్సీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దామని తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఆశీస్సులతో నన్ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా బలపరచడం జరిగింది. నేను రైతు కుటుంబ వచ్చినాను నాకు చిన్న స్థాయి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా సమస్యల గురించి తెలుసు గతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించాను అన్నారు. నేడు ప్రతి పక్షంలో ఉన్న ప్రజా ప్రతినిధుల సమస్యల పైన చట్టసభలలో మాట్లాడడానికి నా వంతు కృషి చేస్తాను. మీ సమస్యలను పరిష్కించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కావున ఈ నెల 28వ తేదీ నాడు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రజాప్రతినిధులు మీ అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఓటు వేసి వేయించి నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు విజయ్, రాజారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, అలంపూర్ నియోజకవర్గం ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



స్థానిక సంస్థల సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు

# ఎంపిటిసి వ్యవస్థ నిర్వీర్యం

## స్థానిక సంస్థలను బలోపేతం చేస్తాం : ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 14 ప్రభాతవార్త:** స్థానిక సంస్థలను బలోపేతం చేసి, వారి ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం సాయంత్రం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎంపిటిసి వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం చేశారని ఎంపిటిసిల ప్రధాన డిమాండ్ అయిన ఆత్మగౌరవం, నిధులు, విధులు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని పోవడం జరిగిందని ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గడిల కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా మూడు నెలల్లోనే ఐదింటిని అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపిందని, మాకు ఉన్న సమస్యలకు కూడా పరిష్కారం దొరుకుతుందనే ఉద్దేశంతో రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావుతో సమావేశమై మా సమస్యలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి మా నినాదమైన ఆత్మగౌరవం, నిధులు, విధులు విషయంలో మేలు చేస్తారనే భరోసాతో సరైన న్యాయ జరుగుతుందనే ఉద్దేశంతో తాము ఎమ్మెల్సీ ఎన్నికల నుంచి తప్పుకోవడం జరిగిందని అలాగే జీవన్‌రెడ్డికి తమపూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఏమైనా కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేదల సంక్షేమం కోసం పని చేస్తున్న పార్టీ అని, ఆ పార్టీకి అండగా నిలవాలని, మేము కలిసి కాంగ్రెస పార్టీతో నడవడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, డిసిసి సోషల్ మీడియా ఇంఛార్జి సిజె బెనహర్, దేవీ రవీందర్, ప్రతాప్, ఉమ్మడి జిల్లా ఎంపిటిసి నాయకులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవాలి

● నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 14 ప్రభాతవార్త :** ఆన్‌లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. వీటితో పాటు మాగనూరు మండలం వర్క్యూరు రీచ్ నుండి టిప్పర్ల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకుంటే మరుసటి రోజు డెలివరీ చేయడం జరుగుతుందని తెలిపారు. కాగా గత ఫిబ్రవరి1 నుండి 29 వరకు మొత్తం 4725 ట్రిప్పుల ఇసుక జిల్లా ప్రజలకు డెలివరీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇసుక కొరకు ఎవరికి మధ్యవర్తులకు డబ్బులు ఇవ్వరాదని ఇసుక బుక్ చేసుకునేందుకు వెబ్‌సైట్ ద్వారా చేసుకోవాలని ఆయన కోరారు.

## కేంద్ర పోలీసు బలగాలచే కవాతు



కేంద్ర పోలీసు బలగాలచే కవాతు నిర్వహిస్తున్న ఎస్సై

**ఇటిక్యాల,మార్చి 14 ప్రభాతవార్త:** ప్రజల్లో ఎన్నికల పట్ల ఆత్మ విశ్వాసం కలిగేలా సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ చేపట్టినట్లు ఇటిక్యాల మండల ఎస్సై వెంకటేష్ వివరించారు. జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశానుసారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తమ ఓటుహక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా గురువారం సాయంత్రం ఎర్రవల్లి మండల కేంద్రంలో ఐటిబిపి కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఎర్రవల్లి మండల కేంద్రంలో వసంతనగర్, శ్రీనివాసనగర్, అరుంధతినగర్, కల్కి భగవాన్ నగర్ కాలనీలలో, పాత ఎర్రవల్లి మండల కేంద్రం చౌరస్తాలో కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్‌మార్చ్ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకుతావు లేకుండా చేయడంలో భాగంగా జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్‌మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు. అదేవిధంగా ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలోని అన్ని మండలాలలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరుగుతుందని,పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలు కలిసి విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు.

## బంగారు భవితకు బాటలు వేసుకోవాలి




విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతున్న హెచ్‌ఎం రాములునాయక్

**బిజినేపల్లి,మార్చి14 ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షల్లో విజయం సాధించి వారి బంగారు భవితకు బాటలు వేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు రాములునాయక్ కోరారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం 10వతరగతి విద్యార్థుల వీడ్కోలుసమావేశం నిర్వహించారు. జిహెచ్ఎం రాములు నాయక్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా చక్కటి రిజల్ట్‌ను తీసుకురావాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులందరి బంగారు భవిష్యత్తు కోసం నిరంతరం ఆరాటపడే పాఠశాల ఉపాధ్యాయుల కలల్ని విద్యార్థులు ఉత్తమఫలితాల ద్వారా నిజం చేయాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు తమకు బోధను చేసిన ఉపాధ్యాయులకు శాలు వాలు కప్పి సన్మానించారు. విద్యార్థులసాంస్కృతిక కార్యక్రమాలుపలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కూరగాయల సాగుపై రైతులకు అవగాహన

**బిజినేపల్లి,మార్చి 14 ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం, జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం, కెవికె పాలెం నాలుగో సంవత్సరం విద్యార్థినిలు, మంగనూరు గ్రామంలో రైతులకు, పందిర్లపై కూరగాయల సాగు, వాటి ప్రయోజనాలను తెలిపారు. పందిర్లపై కూరగాయలు సాగు చేయడం వల్ల మొక్కలకు గాలి, సూర్యరశ్మి ధారాళంగా ప్రసరించడం వల్ల శిలింధ్రాల బెడద చాలా తక్కువ ఉంటాయని, పంట దిగుబడి, నాణ్యత పెరుగుతుందని, చీడపీడలు, తెగుళ్ల బెడద తగ్గిస్తుందని తెలిపారు. ఈ విధంగా సాగు చేయడంతో భారీ వర్షాలకు కూరగాయలు పాడవకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ఇందుకు రైతులు కూడాఈ పద్ధతిని పాటిస్తామనితెలిపారు. కార్యక్రమంలో రావేప్ విద్యార్థినిలు నిహారిక, ప్రణయ, నివేదిత, వైష్ణవి, వైష్ణవిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## జడ్పీచైర్మన్‌కు ఘనంగా సన్మానం



**గద్వాల ప్రతినిధి మార్చి14 ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు గురువారం గద్వాల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు జిల్లా పరిషత్ చైర్మన్‌కు అభినందనలు తెలిపారు. కార్పోరేషన్ కొరకు గతంలో ఎన్నో ధర్నాలు ఎన్నో ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వచ్చిన 100 రోజులు కాకముందే ఆర్యవైశ్య కార్పోరేషన్ ఆమోదించడం చాలా సంతోషకరమైన విషయమని అందుకు కృతజ్ఞతలు తెలుపుతూ,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితను శాలువా, పుష్ప గుచ్ఛంతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు రామోహన్, నందిమల్ల సురేశ్ శెట్టి,జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి బాలస్వామి, ఉరుకుందయ్య, సాయి ప్రకాశ్, శ్రీనివాసులు, వెంకటస్వామి, శ్రీకాంత్, వరప్రసాద్, నాగరాజు, వాసు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఆదివాసీ కాంగ్రెస్ కోఆర్డినేటర్‌గా లింగంనాయక్



**మహబూబ్‌నగర్,మార్చి 14 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏఐసిసి ఆదివాసీ కాంగ్రెస్ విభాగం పార్లమెంట్ నియోజకవర్గాలకు కో ఆర్డినేటర్లను నియామకం చేసింది. మహబూబ్‌నగర్ పార్లమెంట్ కో ఆర్డినేటర్‌గా జిల్లా ఎస్టీ సెల్ ఛైర్మన్ లింగంనాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు టిపిసిసి ఆదివాసీ విభాగం రాష్ట్ర ఛైర్మన్ బెల్లయ్య నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. లింగంనాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్లమెంట్ కో ఆర్డినేటర్‌గా నియమించినందుకు ఏఐసిసి, టిపిసిసి ఆదివాసీ విభాగం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రతి గిరిజన ఇంటికి తీసుకువెళతామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపే ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు.

# అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను పూర్తి చేయడానికి కృషి చేస్తాం

● ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లాల చిన్నారెడ్డి

**వనపర్తి టౌన్,మార్చి 14,ప్రభాతవార్త :** ప్రణాళిక సంఘం బాధ్యతతో పాటు ప్రజా ప్రజా భవన్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే బాధ్యత కూడా రేవంత్‌రెడ్డి చాలా చక్కటి బాధ్యత అప్పగించడం జరిగింది.గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రతిరోజు ఒక గంట ఇంట్లో ముఖ్యంలు కలుసుకున్న తర్వాత సామాన్య ప్రజలకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల కష్ట సుఖాలు తెలుసుకునేవారు ఈ 10 సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజాభవన్లోకి ముఖ్యమంత్రి కలవడానికి ప్రజలే కాదు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు మంత్రులుకి కూడా ప్రవేశం లేకుండా పోయింది.అలాంటి సందర్భంలో ప్రజల సమస్యలను ఎవరికి చెప్పాలో అర్థం కాకుండా పోయింది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజాభవాన్ని యొక్క ఇనప కంచెలుబద్దలు కొట్టి పూలే ప్రజ భవనంగా మార్చి నామకరణం చేయడం జరిగింది.నాలుగు వారాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రజల యొక్క బాధలు వాళ్ళ యొక్క అప్లికేషన్లు స్వయంగా తీసుకోవడం జరిగింది.ముఖ్యమంత్రి యొక్క కార్యక్రమాల్లో బిజీగా ఉండడం వల్ల ఆ యొక్క ప్రజావాణి కార్యక్రమానికి ఒక ఐఏఎస్ ఆఫీసర్ను నోడల్ ఆఫీసర్గా మరియు జి చిన్నారెడ్డి ప్రజావాణి ఇన్చార్జిగా నియమించడం జరిగింది.నాకు చార్జ ఇచ్చిన తర్వాత ఏమైనా అత్యవసర విషయాలంటే అప్పుడప్పుడు అక్కడే ఉండి ఆఫీసర్లతో మాట్లాడి సమస్యలను తీర్చే విధంగా చేస్తున్నాను



సమావేశంలో మాట్లాడుతున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లాల చిన్నారెడ్డి

అందుకని గతంలో 1200 నుంచి 1300 దరఖాస్తులు వచ్చేవి ఇప్పుడు 2000 నుంచి 2500 వరకు దరఖాస్తులు వస్తున్నాయి హైదరాబాద్ లో మంగళవారం శుక్రవారం నాడు ప్రజావాణి కాలనీ నిర్వహిస్తున్నాము జిల్లా హెడ్ క్వార్టర్స్ తో సోమవారం కలెక్టర్ ఆధ్వర్యంలో మరియు ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏవైనా సమస్యలు తీరనట్లయితే మేము స్వయంగా సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయొక్క సమస్యలను తీర్చేవిధంగా కృషి చేస్తున్నాం ముఖ్యంగా వనపర్తి లో టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందో ఆ యొక్క కార్యక్రమాలు అసంపూర్తిగా మిగిలిపోయారు అని అలాగే వదిలేస్తే ప్రజాధనాన్ని వృధా అవుతుంది ఆ యొక్క పెండింగ్లో ఉన్నపనులను పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వంతో మాట్లాడి ఆ యొక్కఅవసరమైన నిధులను కేటాయించి అభివృద్ధి పూర్తిచేసే బాధ్యతగా ఈకాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది.నేను ఒక అడుగు ముందుకు వేసి గత ప్రభుత్వంలో పనిచేసిన వ్యవసాయ శాఖ మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డితో మాట్లాడడం జరిగింది.మీ హయాంలో ఏవైతే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినారు ఆ యొక్క కార్యక్రమాల్లో ఎన్ని పూర్తి అయినాయి ఎన్ని అసంపూర్తిగా మిగిలిపోయాయి నాకు పంపండి నేను ఆ యొక్క పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని ఈ సభాముఖంగా తెలియ జేస్తున్నాను.ఇది వనపర్తి అభివృద్ధి తప్ప వేరే ఉద్దేశం అయితే కాదు ఎందు కంటే గతంలో కూడా నేను మాట్లాడడం జరిగింది నేను ఏం తీసుకొస్తాను అన్నది గద్వాల నుండి మాచర్ల రైల్వే లైను చాలా ఫాస్ట్‌గా మూవ్ అయితా ఉంది కల్వకుర్తి డోర్నకల్ రైల్వేలైన్‌ను చాలాఫాస్ట్‌గా పూర్తి కావడానికి పూనాదులు పడును న్నాయి ఒక ఇండ్రస్టీ సెంటర్ కూడా వనపర్తికి కావాలి ఒక 2000 ఎకరాలు కేటాయించినట్లయితే హైదరాబాదులో ఉన్నటువంటి ఇండస్ట్రియల్ సెంటర్ వాళ్ళ వాళ్లు నాకు చెప్పడం జరిగింది.అదేవిధంగా మన వనపర్తి అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే మేఘా రెడ్డితో కూర్చుని వనపర్తి సమస్యల్లో గురించి చర్చించి అభివృద్ధి పథంలో నడపడానికి నా వంతు సహాయం సహకారం చేయడం జరుగుతుంది కల్వకుర్తి వచ్చే నీళ్ల ఘనపురము బుద్దారము చెరువులను నింపడానికి మరియు నీళ్ల తీసుక రావడానికి ప్రయత్నం చేస్తున్నాను అభివృద్ధి కొరకు శాయశక్తుల్లే కృషిచేసి అభివృద్ధిని ముందు ఉంచుతానని నేను ఈ యొక్క సమావేశం ముఖ్యంగా తెలియజేస్తున్నాను.

# బిజెపి పటిష్టతకు నా వంతు కృషి చేస్తా

● మండల బిజెపి అధ్యక్షుడి కృష్ణంరాజు



కృష్ణంరాజుకు నియామక పత్రాన్ని అందజేస్తున్న పవన్‌కుమార్‌రెడ్డి

**దేవరకద్ర,మార్చి 14 ప్రభాతవార్త :** దేవరకద్ర మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడిగా స్థానికుడైన కృష్ణంరాజును గురువారం నియమించారు. మహబూబ్‌నగర్‌లోని డికె అరుణ నివాసంలో కృష్ణంరాజును దేవరకద్ర మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కృష్ణంరాజును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇంఛార్జి డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డితో పాటు దేవరకద్ర నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంఛార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు తనవంతు కృషి చేస్తానన్నారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలో పార్టీ అభివృద్ధికి పాటుపడతారన్నారు. ఈ విషయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తనకు సహకరించాలని కృష్ణంరాజు కోరారు.

# మోడీ సభ విజయవంతం చేయాలి

- సన్నాహక సమావేశంలో బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ



సమావేశంలో మాట్లాడుతున్న డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో , మార్చి 14, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించే ప్రధానీ నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉమ్మడి పాలమూరులోని రెండు పార్లమెంట్ స్థానాల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. గత పదేండ్లలో కేంద్రం నుంచి అమలు చేసిన ప్రతి పథకాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. అనంతరం బీజేపీ నేత ఏపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ రెండు పార్లమెంట్ స్థానాల్లో భారీ మెజార్టీతో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదామని ప్రధానికి బహుమతిగా ఇద్దామని పేర్కొన్నారు. యనరేంద్ర మోడీ సభకు ప్రతి గ్రామం నుంచి వందలాదిగా కార్యకర్తలు, ప్రజలు తరలాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ డోకురు పవన్‌కుమార్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, పద్మజారెడ్డి, దేవరకద్ర ఇన్‌చార్జి కొండా ప్రశాంత్‌రెడ్డి, సాహితీరెడ్డి, పాల్గొన్నారు.

## అభయమివ్వు ఆంజనేయా...



**మహబూబ్‌నగర్, మార్చి14, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తాను విజయం సాధించేలా ఆశీర్వదించాలని, అభయమివ్వాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ వేడుకున్నారు. గురువారం ఉదయం అప్పన్నపల్లిలోని అభయాంజనేస్వామి ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ అధిష్టానం తనకు కేటాయించాక మొదట ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఆమె వెంట జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, పద్మజారెడ్డి, సాహితీరెడ్డి ఉన్నారు.

## ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటుపై హర్షం..

**కోయిల్‌కొండ,మార్చి 14 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఆర్యవైశ్య, కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మందిపల్లి అశోక్‌కుమార్ గురువా రం హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కా ర్పోరేషన్‌లు ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఆర్యవైశ్య సం ఘం నేతలు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని పోరాటాలు నిర్వహించారన్నారు. నేతల పోరాటాల కృషి వల్లే ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్యవైశ్య సంఘంకార్పోరేషన్ ఏర్పాటుచేయడంపట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో సీఎం రేవంత్‌రెడ్డి




**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి14, ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఎక్స్ ఆఫీషియో హోదాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరు నమోదైంది. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల తుది జాబితా వికారాబాద్ జిల్లా కొడం గల్ తాసిల్దార్ కార్యాలయం నుంచి విడుదల చేశారు. కొడంగల్ పురపాలిక పరిధి నుంచి సీఎం రేవంత్‌రెడ్డి పేరు నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. ఈనెల28న జరగనున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కోసం మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసున్నట్లు రెవెన్యు అధికారులు తెలిపారు.

## బీజేపీ నూతన మండలాధ్యక్షుల నాయామకం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 14, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు మండలాలకు మండలాధ్యక్షులను నియమిస్తూ పార్టీ నిర్ణయించింది. ఈమేరకు గురువారం మహబూబ్‌నగర్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దేవరకద్ర మండలాధ్యక్షుడిగా కృష్ణంరాజు. కౌకుంట్ల మండలాధ్యక్షుడిగా రవీందర్‌రెడ్డి, అడ్డాకుల మండలాధ్యక్షుడిగా బుచ్చన్నను నియమిస్తూ నియామక పత్రాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, పార్లమెంట్ కన్వీనర్ డోకురు పవన్‌కుమార్‌రెడ్డి, దేవరకద్రఇన్‌చార్జి కొండా ప్రశాంత్‌రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో చిన్నచింతకుంట మండలాధ్యక్షుడు దశరథ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రాజగోపాల్‌రెడ్డి, గాల్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, నరేశ్‌చారి, అరుణ్‌కుమార్, వాటికి ఆందజనేయులు పాల్గొన్నారు.



## సిబ్బందికి అవగాహన అవసరం

● నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి,మార్చి14 ప్రభాతవార్త:** కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా కలెక్టర్ సమావేశపు మందిరంలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వివిటి, వీఎస్‌టి, ఎంసిసి,టీంలకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా విధులు నిర్వహించే ఎన్నికల అధికారులు శిక్షణకు సంబంధించి ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చన్నారు. జిల్లా ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్‌తో పాటు ఇతర అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు సంబంధించిన ప్రచార పూర్తి ఖర్చులపై దృష్టిపెట్టాలన్నారు. ఎంసిఎంసి కమిటి ద్వారా అభ్యర్థి చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణాలు ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం వాటిని పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలన్నారు. విడియో సర్వేలైన్స్ టీమ్స్ అభ్యర్థులకు సంబంధించిన ర్యాలీల, సభలను చిత్రీకరించి అక్కడ వేదిక, కుర్చీలు, బ్యానర్లు తదితర వాటికి ఖర్చు వివరాలను అకౌంటింగ్ టీం అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఎన్నికల సూపరింటెండెంట్, ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టం దృష్టిలో అందరూ సమానమే

● జిల్లా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్



మాట్లాడుతున్న జిల్లా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 14 ప్రభాతవార్త:** గురువారం శీలా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి మహిళలకు, పిల్లలకు సెన్సిటైజేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటివ్ సురేష్ మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపారు. మహిళలకు, పిల్లలకు వారికి సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. జిల్లా చీఫ్ లీగల్ అండ్ సెషన్ కౌన్సిల్ అడ్వకేట్ లక్ష్మిపతి మాట్లాడుతూ రాజ్యాంగం హక్కులు అందరికి తెలియజేయాలని ప్రతి ఒక్కరికి ఉచితంగా న్యాయం పొందాలన్నారు. ఈ సదస్సులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మిపతిగౌడ్, పిఎల్‌వి హాజమ్మ, ఎస్సై ఆంజనేయులు సిఐ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**లింగాల,మార్చి 14 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని గురువారం అచ్చంపేట ఆర్డీఓ మాధవి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లింగాల మండలంలోని అప్పాపూర్ పెంట, రాంపూర్ పెంట, పుల్లయ్యపల్లి, మెడిమల్కల సింగిడి గుండాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లోని సౌకర్యాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఆమె వెంట లింగాల తహసిల్దార్ ఉమా, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న దృశ్యం